## శ్రీ గ్లోబల్ హైస్కూల్లో విజయోత్సవం

- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న హైస్కూల్
- పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం
- క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలి.. కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి
- పది ఫలితాల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ ప్రభంజనం సృష్టించిన విద్యార్థులకు మెడల్స్, నగదు ప్రోత్సాహకాలు

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 02 మే 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం..

5



# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి

- భూ భారతికి అనూహ్య స్పందన
- నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి
- 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి
- భూ సమస్యలపై 11, 630 దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి
- 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా పాల్గొన్న...
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మార్పుకు నాంది భూ భారతి : మంత్రి పొంగులేటి



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు మిగతా 2లో..



### పదిలో ఆక్స్ ఫర్డ్ స్కూల్ విజయభేరి





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్థానిక స్టేషన్ రోడ్ లోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో పదిలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆక్స్ ఫర్డ్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ జాఫర్ అలీ మతీన్ , మరియు వైస్ ప్రిన్సిపాల్ సిద్ధిఖా అజీజ్ తెలిపారు . సాయి మణికంఠ 584 , విగ్నేష్ 580, రిమ్స మేహవిష్ 565 , దీప్తిక 563, అనస్ 559, సంజన 557, నియ రోస్ 553 మార్కులు సాధించారని, తమ పాఠశాల పదవ తరగతి ఫలితాలలో 43 మంది విద్యార్థులకు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించారని తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

### కార్మికు కర్షకులు ఏకంగా పోరాడండి సిపిఐ



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

మోడీ ప్రభుత్వకార్మిక కర్షిక వ్యతిరేకి విధానాలపై కార్మికులు కర్షకులు ఏకంగా పోరాడాలని జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ లు పిలుపునిచ్చారు గురువారం అమ్మపాలెం గ్రామంలో మునిగ కోటేశ్వరరావు అధ్యక్షతన మేడే ఉత్సవాల సభలో వారు పాల్గొని ప్రసంగించారు జరిగిన మేడే ఉత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ కార్మిక కర్షిక చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తు కేంద్ర ప్రభుత్వ పాలకులు కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు వేలాదిమంది ప్రాణ త్యాగాలతోని సాధించుకున్న హక్కులను కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సమాయత్తం కావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పివి రావు వెంపటి పరశురాములు శాఖ కార్యదర్శి మునగ కోటేశ్వరరావు వెంపటి సత్య నారాయణ వెంపటి నరసరావు బానోత్ దాము రామారావు రాము శ్రీను లాల్ సైదులు జడ వెంకన్న కుప్పాల నాగేష్ భాష తదితరులు పాల్గొన్నారు ముందుగా గ్రామంలో సిపిఐ ఎర్రజెండాను వెంపటి సత్యనారాయణ వెంపటి పరుశురాములు తేజ వత్ శ్రీను లు ఎర్రజెండాలను ఆవిష్కరించారు.

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి

(మొదటిపేజీ తరువాయి..)

చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్‌లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు. లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండు టెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**మార్పుకు నాంది : మంత్రి పొంగులేటి**

"గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను, బాధలను వ్యక్తం చేశారు. ధరణితో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం. చట్టం తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

## నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు https://neet.nta.nic.in పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గ్లోబల్ హైస్కూల్లో విజయోత్సవం

- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న హైస్కూల్
- పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం
- క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలి.. కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి
- పది ఫలితాల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ ప్రభంజనం సృష్టించిన విద్యార్థులకు మెడల్స్, నగదు ప్రోత్సాహకాలు













**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి చింతకాని మండల స్థాయిలో టాప్ ప్లేస్ లో నిలిచిన నాగులవంచకు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ లో గురువారం విజయోత్సవాన్ని జరుపుకున్నారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మంచి మార్కులు సాధించిన పలువురు విద్యార్థులకు కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడల్స్ తో పాటు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్రమశిక్షణ, పట్టుదల, అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం నేతృత్వంలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ గత 15 ఏళ్లుగా మండల స్థాయిలో తిరుగులేని విజయాలను నమోదు చేసుకుని జిల్లాలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నామని తెలిపారు. తమ పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్న పలువురు విద్యార్థులు తమ తదుపరి ఇంటర్ పరీక్షల్లోనూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించుకోవడం శ్రీ గ్లోబల్ హైస్కూల్ యొక్క ఫౌండేషన్ మాత్రమే అని అన్నారు. అనేకమంది గ్రామీణ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా రూపకల్పన చేయడంలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఒక సమగ్రమైన ప్రణాళికతో, నిపుణులైన ఉపాధ్యాయ బృందంతో ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి విద్యార్థులను ఉత్తమ ప్రమాణాలతో తయారు చేసుకుంటున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో మరింతగా విద్యార్థులను రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో పోటీపడేలా కృషి చేస్తామని దివాకర్ రెడ్డి తెలిపారు.

ఈ ఏడాది సాధించిన ఫలితాలు మాకు మంచి స్ఫూర్తినిచ్చాయని అందుకు కారకులైన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల పేరెంట్స్ కు, విద్యార్థులకు దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.

## శ్రీ గ్లోబల్ కీర్తి కిరీటంలో మెరిసిన వజ్రం సోహైల్..

గత 15 ఏళ్లుగా చింతకాని మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ 2025 పదో తరగతి ఫలితాల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ కు చెందిన సోహైల్ శ్రీ గ్లోబల్ కీర్తి కిరీటంలో వజ్రంలా మెరిశారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పది ఫలితాల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పది ఫలితాలను విడుదల చేయడం జరిగింది. ఆ ఫలితాలలో చింతకాని మండలానికి చెందిన శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నతమైన మార్కులను సాధించడమే కాకుండా చింతకాని, బోనకల్ మండలాల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. (ఎండి. సోహెల్ 569/600). అంతేకాకుండా 100శాతం ఉత్తీర్ణత ఫలితాలను సాధించి బోనకల్లు చింతకాని మండలాల్లో సాటిలేని స్కూల్ గా నిరూపించుకోవడమే కాకుండా శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా చేసినారు. ఇంతటి ఘనమైన విజయాలను సాధించి రెండు మండలాల్లో మొదటి స్థానంలో గ్లోబల్ హైస్కూల్ ఉంచినందుకు గాను శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఫౌండర్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులను అభినందించడం జరిగింది.

## చింతకాని, బోనకల్లు మండలాల్లో తిరుగులేని శ్రీ గ్లోబల్ హై స్కూల్

100శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు శ్రీ గ్లోబల్ కు వన్నె తెచ్చారు. పరీక్షకు హాజరైన వారు 31 మంది కాగా, ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత 31మంది సాధించారు. అందులో టాప్ మార్కులు సాధించిన వారిలో.. ఎండీ సోహెల్ : 569/600, సాహితి, 557/600, వైష్ణవి, 555/600, నరేష్, 545/600, గ్రీహిత 535/600, చందన, 531/600, దీపిక, 529/600, సజిత 521/600, రాహుల్. 525/600, ఉదయ్ 522/600, పృధ్విరాజ్ 518/600 సాధించారు. 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 11 మంది, 500-450పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 12 మంది, 450-400పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 08 మంది ఉన్నారని దివాకర్ రెడ్డి తెలిపారు. విజయసాధకులైన మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు. ఇట్టి ఘనమైన విజయాన్ని సాధించిన మా విద్యార్థిని విద్యార్థులను శ్రీ గ్లోబల్ హైస్కూల్ ఫౌండర్ అయినటువంటి శ్రీ ఇనుకుల దివాకర్ రెడ్డి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్. ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, డైరెక్టర్స్. వాహిని మేడం, సుధాకర్ రెడ్డి గారు, తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్. పస్నీర్ రామారావు, వైస్ ప్రిన్సిపల్. చాపల మడుగు తిరుపతి రావు, ఇంచార్జ్. వేర్పుల కోటేశ్వరరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మురళీకృష్ణ, పవన్ కుమార్, వెంకట్రావు, లక్ష్మణరావు, వంకాయలపాటి త్రివేణి, బేబీ, సుష్మ, శిరీష, శ్రీలక్ష్మి, సాయి జ్యోతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కారకులైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు కూడా శ్రీ గ్లోబల్ హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయడం జరిగింది.

## కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం

- తాండ్ర వినోద్ రావు(బిజెపి రాష్ట్ర నాయకులు)
- ప్రధాని నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదములు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం. అని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. నిన్న కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి హృదయపూర్వక ధన్యవాదములు. తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయయమని పేర్కొన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయని,. దీన్నో రాజకీయ అస్త్రంగా వాడుకుని.. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించాయని, కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని మరోసారి రుజువు అయిందని పేర్కొన్నారు.

# ఆర్ఎంపీలపై దాడులు ఆపాలి

- ప్రత్యేక శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డులు అందజేయాలి
- బోనకల్ మండల గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ డిమాండ్
- ఘనంగా పలువురు ఆర్ఎంపీలకు సన్మానం





**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఆర్ఎంపీలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్,





ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నరసింహారావు డిమాండ్ చేశారు. బోనకల్ మండలంలో గురువారం జరిగిన గ్రామీణ వైద్యుల సంఘం మండల మహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరేష్, నరసింహారావు మాట్లాడుతూ... ప్రజా వైద్యాన్ని నమ్ముకుని ప్రాథమిక వైద్యం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న వేలాదిమంది గ్రామీణ వైద్యులను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి వారిని గ్రామీణ వైద్యులు సేవలు వినియోగించుకుంటామని వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని అన్నారని నాడు ముఖ్యమంత్రి హెూదాలో ఆయన ఇచ్చిన హామీ నెరవేర్చే లోగా దురదృష్టవశాత్తు ఆయన చనిపోవడం ఆర్ఎంపీలకు పెద్ద లోటని వారు తెలిపారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని ఆర్ఎంపీలకు ప్రత్యక్ష శిక్షణ ఇచ్చి తమ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఇకనైనా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర చాలా విలువైనదని వారన్నారు. కానీ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మాత్రం గ్రామీణ వైద్యులను ఉగ్రవాదులు, దేశద్రోహుల పై దాడులు చేసినట్టుగా దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యుల పట్ల కనికరం చూపించి ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో స్వేచ్ఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇచ్చి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ప్రమాదాలకు గురై చనిపోతున్న గ్రామీణ వైద్యుల కుటుంబాలకు రూ. 10 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులకు ఇండ్ల స్థలాలు, వ్యక్తిగత భీమా, గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని ఆ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఆర్ఎంపీ వైద్యులను శాలువా బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం ఉపాధ్యక్షులు నారపొంగు వీరభద్రం, అధికార ప్రతినిధి అన్నారపు నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మరి నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు, బాలకృష్ణారెడ్డి, కోశాధికారి ఇలాసాగరపు ప్రసాద్, అధికార ప్రతినిధి సిద్దు, సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవిడ ఉపేందర్, న్యాయ సలహాదారుడు కాకటి కరుణాకర్, కార్యవర్గ సభ్యులు అమరనాథ్, బోయినపల్లి రమేష్, బోనకల్ మండల అధ్యక్షులు గుర్రం రమేష్, ప్రధాన కార్యదర్శి మురళి, ఉపాధ్యక్షులు మాతంగి కిరణ్, సహాయ కార్యదర్శి బాజీ, కోశాధికారి మంద రామారావు, అధికార ప్రతినిధి పండు, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, చింతకాని మండల బాధ్యులు బత్తుల రాజకుమార్, ఎర్రుపాలెం, వైరా, వత్సవాయి బోనకల్ మండలాల గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# వాడవాడనా జై బాపు విజయవంతం

- ఉద్యమ స్ఫూర్తిని చాటిన కాంగ్రెస్ శ్రేణులు
- డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ విభజన విధానాలను బిజెపి విడనాడాలని డిమాండ్ చేశారు. 36 డివిజన్ ఎర్రం బాలగంగాధర్ తిలక్, 32 డివిజన్ దేవత శంకర్ నాయక్, 17 డివిజన్ ధనల వెంకటరమణ,27 డివిజన్ దొడ్డా నగేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మొదలయింది. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ గౌరవనీయులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఖమ్మం నగరంలో వాడవాడన నిర్వహించింది. ఖమ్మం త్రీ టౌన్ ఏరియాలో అన్ని డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిందని త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ ను దుర్గాప్రసాద్ అభినందించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ నేతలకు, శ్రేణులకు పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బీసీ సేల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, సేవాదళ్ అధ్యక్షులు గౌస్, కార్పొరేటర్లు మల్లీది వెంకటేశ్వర్లు, చామకూరి వెంకటేశ్వర్లు, కన్న%శీ% వైష్ణవి ప్రసన్న కృష్ణ,గజ్జల లక్ష్మీ వెంకన్న,, కొప్పుర సరిత ఉపేందర్, ముస్తఫా, బీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, డైరెక్టర్ బోజడ్ల, సత్యనారాయణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్, గజ్జి సూర్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రూణావత్ రమాదేవి, మాజీ కౌన్సిలర్ బెడదం సత్యనారాయణ, ధనాల పేరయ్య యేసుబోయిన శ్రీశైలం, నీలం కృష్ణ, కల్వకుంట గోపాల్, బొమ్మ ఉదయ్,అరవపల్లి శివ,లక్కీ ఉపేందర్, బూరెల లక్ష్మీనారాయణ, సాధు శంకర్, నల్లపు శ్రీనివాసు వెన్నుపండు, యూసఫ్, రజ్జి, పట్టాభి, పత్తికొండ శ్రీనివాసు,




సముద్రాల శ్రీనివాసు, తోళ్ళ కుటుంబరావు, తోళ్ల రాకేష్, ముద్దు కృష్ణ చట్టు మంగ, బాలిన శ్రీనివాస్ ఆకుల సతీష్ బొమ్మగాని సైదులు సుదర్శన్ కడలి పరబ్రహ్మం గోనబత్తుల వెంకటేశ్వర్లు గట్టు సత్యనారాయణ రేగు లింగస్వామి గెల్లా కృష్ణవేణి, మాడిశెట్టి మదన్, దేవత దివ్య, పిలుట్ల వెంకన్న మామిడాల మహేష్ దయ్యాల నాగేశ్వరరావు ప్రసన్న, శ్రీదేవి, కుమ్మరి కుంటలు వంశీ సుమ, చల్లా రాకేష్ తుపాకుల నాగేశ్వరావు గోపి,లక్ష్మణ్, తురక వీరభద్రమ్, పిడుగు మల్లికార్జున్, పిడుగు ఉపేందర్, లింగస్వామి జానీ సురేషు పుల్లయ్య, జానీ, గంగాధర్, జహీర్, దిరిశాల శ్రీనివాస్,, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి సతీమణి.. అమ్మలాంటి గుణం..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి



క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా? మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ



సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

# టీజీహెచ్ఓస్ రాష్ట్ర అధ్యక్షునిగా గుడిమళ్ల సందీప్

- రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా అనితశ్రీ విజయం
- ఉద్యాన శాఖ చరిత్రలో మొదటి సారి జరిగిన ఎన్నికలు
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల అనుబంధ సంఘం గా గుర్తింపు
- వారి ఆధ్వర్యంలోనే జరిగిన ఎన్నికలు
- వీరిద్దరూ ఖమ్మం జిల్లా వాసులే







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన గుడిమళ్ల సందీప్ కుమార్ ఎన్నికయ్యారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఖమ్మం నగరానికి చెందిన అనితశ్రీ విజయం సాధించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ప్రస్తుతం గుడిమళ్ల సందీప్ కుమార్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ (సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ) లో ప్రాజెక్ట్ ఉద్యాన అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. సందీప్ కుమార్ గతంలో పదేళ్లపాటు (2013 -2023) ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ ప్రాంతాలలో (ఇల్లందు, అచ్యుతాపురం ఉద్యాన నర్సరీ, ఖమ్మం) ఉద్యాన అధికారిగా పని చేసి, రైతుల్లో మంచి గుర్తింపు పొందారు. మహిళా అధ్యక్షురాలిగా ఖమ్మం సాంకేతిక ఉద్యాన అధికారిణి గా విధులు నిర్వహిస్తున్న అనిత శ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షునిగా సందీప్ కుమార్, మహిళా అధ్యక్షులుగా అనిత శ్రీ ఎన్నికవ్వటం, వీరిద్దరూ జిల్లా వాసులే కావడం గమనార్హం. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యనారాయణ, ఎన్నికల అధికారి శ్రీరామ్ రెడ్డి మరియు సహాయ ఎన్నికల అధికారి శ్రీ నిష్ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ చరిత్రలో మొట్టమొదటిసారి హోరా హోరీగా, ఉత్కంఠ భరితంగా జరిగిన జరిగిన ఈ ఎన్నికల్లో సందీప్ కుమార్ విజయం సాధించారు. తదుపరి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా సందీప్ కుమార్, ఇతర సభ్యులు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శి గా విద్యా సాగర్ (నల్గొండ), సహా అధ్యక్షులుగా అనంత్ రెడ్డి (నల్గొండ), కోశాధికారిగా జలంధర్ (జీడిమెట్ల) గెలుపొందారు. తదనంతరం నూతనంగా గెలిచిన ఉద్యాన అధికారుల సంఘం సందీప్ కుమార్ ఆధ్వర్యంలో టీజీఓ నాయకులు ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీరామ్ రెడ్డి, శ్రీనిష్ తదితరులతో కలిసి ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీమతి యాస్మిన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉద్యాన అధికారుల సంఖ్య ను రెట్టింపు చేయాలనీ, ఉద్యాన విస్తరణ అధికారుల పోస్టులు క్రియేట్ చేసి భర్తీ చేయాలనీ, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న %నా% లకు వాహన సదుపాయం కల్పించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు సంచాలకులు ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్తా అని సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు సందీప్ కుమార్ మాట్లాడుతూ ఉద్యాన అధికారుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకొని వెళ్తా, వాటికి పరిష్కారం లభించేలా ప్రయత్నం చేస్తామని, ఉద్యాన అధికారుల సంక్షేమం కోసం ప్రయత్నం చేస్తా అని స్పష్టం చేశారు.

## బడేమియా చౌదరిని పరామర్శించిన పోతినేని, నున్నా

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ కి గురైన ఖమ్మం 3 టౌన్ సిపిఎం సీనియర్ నాయకులు గన్నపనేని బడేమియా చౌదరిని పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు గురువారం ఖమ్మం శ్రీనివాస్‌నగర్ లోని చౌదరి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు రెండు నెలలు బెడ్ రెస్ట్ తీసుకోవాలని చెప్పినట్లు చౌదరి వివరించాడు. ఆయన త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో ఎప్పటిలాగే ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని నాయకులు చౌదరిని కోరారు. పోతినేని, నున్నాతో కలిసి వెళ్ళి చౌదరిని పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యాలయం కార్యదర్శి ఆర్. ప్రకాష్, చింత కొండల్ రావు, గోపి, పుల్లారావు, వారి సోదరుడు పున్నయ్య, వారి కుమారుడు శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- పహల్గామ్ ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలి
- రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి
- ఎల్ హెచ్ పీఎస్, వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితిల నిరసన





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీలపై దాడి ఉగ్రవాదుల దాడితో సమానమైనదని, పహల్గామ్ లో అమాయక పౌరులను హతమార్చిన ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయలని అదే విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా రూపొందించిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితీ- నంగారా భేరీ, వీరనారీ మాతా సావిత్రి బాయి పూలే ఆశయ సాధన సమితి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రకటించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితీ (ఎల్ హెచ్ పీఎస్)- నంగారాభేరీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు భద్రు నాయక్, వీరనారీ మాతా సావిత్రీబాయి పూలే ఆశయసాధన సమితి భూక్యా ఉపేంద్ర బాయి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ ఎస్కే నజీమా, వీరనారీమణుల ఆశయ సాధన సమితీ అధికార ప్రతినిధి త్రివేణి మాట్లాడుతూ.. మావోయిస్టులను హతమార్చేందుకుగాను కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోందని తన పౌరులపైనే పాశవికంగా ఉగ్రవాదుల వలే దాడులను దిగడం సమంజసం కాదని పేర్కొన్నారు. దేశీయ, పారిశ్రామిక వేత్తలను అటవీ సంపదను కట్టబెట్టేందుకే ఈ ఆపరేషన్ కగార్ ఉద్దేశంగా ఉందని ఆరోపించారు. ఈ ఆపరేషన్ తో అటవీ స్వరూపం, ఆదివాసీల అస్తిత్వం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉదంతం మన మానవత్వానికే మాయని మచ్చ వంటిదని అభివర్ణిస్తూ.. ఉగ్రవాదులు అక్కడ అంత స్వేచ్ఛగా సంచరిస్తూ.. పలువురి ప్రాణాలను హరించి అంతే స్వేచ్ఛగా వారు వెళ్లిపోవడం మన వైఫల్యమనని విమర్శించారు. కాశ్మీర్ వంటి సున్నిత ప్రదేశంలో కేంద్ర బలగాల మోహరింపు లేకపోవడం విస్మయం కలిగిస్తోందని, ఈ దుర్మార్గానికి ఒడిగ్గిన ఉగ్రవాదులను వెతికి పట్టుకుని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పేద ముస్లింల అభివృద్ధికి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ సవరణ చట్టం 2025ను తీసుకువచ్చామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు సంబంధించిన విషయంలో ముస్లిమేతరులకు చోటుకల్పించడం వక్ఫ్ భూముల అంశంలో కబ్జాలకు పాల్పడిన వారికి విధించే శిక్షను, జరిమానాను తగ్గించడం వెనుక దురుద్దేశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ పహల్గామ్, వక్ఫ్ సవరణ చట్టం ఇలా పలు అంశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ.. అసలైన విషయాలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నుంచి దృష్టి మరలిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు కే.విజయ , జిల్లా నాయకురాలు లలితా బాయి, జయమ్మ, జాన్సీ , ప్రమీల,సుభద్ర , రజియా, లక్ష్మి, సుధ , మేరీ, శ్రీదేవి, చందన, కవిత, శ్రీలత, రాణి, కోమలీ , సుజాత, సంధ్య, సరోజని, భవాని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.